# జీఎస్‌టీ సంస్కరణలతో సామాన్యులకు

## నెలకు 5 వేల నుంచి 20 వేల వరకు ఆదా

- ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో రెండో రోజు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి ప్రచారం
- జీఎస్‌టీ 2.0పై ప్రజలకు అవగాహన
- ప్రతి దుకాణానికి తిరుగుతూ.. సామాన్యులకు అందే లబ్ధిపై వివరణ
- ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వినతి
- కూటమి ప్రభుత్వం ప్రజా పక్షపాత ప్రభుత్వం



జీఎస్‌టీ 2.0 సంస్కరణలతో సామాన్యులకు నెలకు 5 వేల నుంచి 20 వేల వరకు ఆదా అవుతుందని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో మంగళవారం కేతంరెడ్డి వినోద్‌రెడ్డి రెండో రోజు నెల్లూరు సిటీ పరిధిలోని బాలాజీ నగర్ అన్నపూర్ణ అపార్ట్‌మెంట్ ఏరియాలో జీఎస్‌టీ సంస్కరణపై స్థానికులకు, చిరు వ్యాపారులకు అవగాహన కల్పించారు. ప్రతి దుకాణానికి తిరుగుతూ, స్థానికులను పలకరిస్తూ ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్‌టీ సంస్కరణలపై తెలియజేశారు. నిత్యం ఉపయోగించే వస్తువులపై తగ్గిన పన్నులను వివరించారు. దేశవ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని జీఎస్‌టీలో సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జీఎస్‌టీ 2.0తో ప్రజలు నిత్యం ఉపయోగించే పప్పు, ఉప్పు, చెప్పులు, చీపురు వంటి అనేక రకాల వస్తువులపై జీరో ట్యాక్స్ చేశారని వెల్లడించారు. ప్రపంచ దేశాల్లో భారత దేశాన్ని అగ్ర పథాన నిలిపేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్నారు. అటు ప్రధాని మోదీ సహకారం, ఇటు సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి చెందుతోందన్నారు.
కూటమి ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు కూటమి ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. అటు సూపర్ సిక్స్ పథకాలు.. ఇటు సూపర్ జీఎస్‌టీ ద్వారా ప్రజలకు దసరా ముందే వచ్చిందన్నారు. ఎన్నో ఆశలతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, లోకేష్ గారిని, అటు నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, మంత్రి నారాయణను ప్రజలు గెలిపించిన దానికి కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలు నెరవేరుతున్నాయన్నారు. జీఎస్‌టీ తగ్గడం వల్ల ప్రజలపై భారం తగ్గుతుందని వివరించారు. వ్యాపారం మరింత వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, టిడిపి కనకేశ్వరరావు, జాన్ డేవిడ్, ఉడాలి సూర్యనారాయణ, కమ్మ పెంచలయ్య చౌదరి, నలిశెట్టి శ్రీనివాసులు, మాధవ్ నాయుడు, షమీమ్, వినయ్, కుక్క ప్రభాకర్, మహిళా నాయకులు జాన్సీ, కుసుమ, భార్గవి, అనుష తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ అమ్మ వారిని దర్శించుకున్నారు. మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, సవిత గార్లతో పాటు ఎమ్మెల్యేలు పరిటాల సునీతమ్మ , గల్లా మాధవి , మిరియాల శిరీష , బండారు శ్రావణిశ్రీ , ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ గార్లతో కలిసి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పవిత్ర నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించి సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతమ్మ ఆకాంక్షించారు.



## ఉత్సవ కమిటీ సభ్యులంతా చిత్త శుద్ధితో పని చేయాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

విజయనగరం, సెప్టెంబర్ 23ఎల్లో సింగం

విజయనగరం ఉత్సవాల నిర్వహణ కోసం పలు కమిటీ లలో నియమించిన అధికారులు వ్యక్తిగతంగా , మనసు పెట్టి చిత్త శుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉత్సవ కమిటీ సభ్యులతో సమీక్షించారు. వేదిక వారీగా, కార్యక్రమం వారీగా ప్రణాళికాబద్ధంగా ఏక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ఉత్సవాలను ఎటువంటి లోటు లేకుండా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమాలన్నీ వైవిధ్యంగా, వినోదాత్మకంగా ఉండాలని, ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని పంచాలని అన్నారు. లైఫ్ మెంబెర్స్ ను కలుపుకొని, ఎవరికి కేటాయించిన విధులను వారి పరిధి లో నిర్వహించాలన్నారు. గత ఏడాది నిర్వహించిన అన్ని రకాల కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. అత్యవసర ఆరోగ్య విభాగాలను ఏర్పాటు చేయాలని, పండగ 3 రోజులూ నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని , తాగు నీటి సరఫరా కూడా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో జె సి సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణం పై 6ఏ కేసు

### 15 వేలు జరిమానా వేసిన జె.సి సేతు మాధవన్

విజయనగరం, సెప్టెంబర్ 23: ఎల్లో సింగం

సంతకవిటి మండల కేంద్రంలోని ఓం శ్రీవినాయక ఎరువుల దుకాణంపై 6ఏ కేసు నమోదు చేసి, రూ.13.62 లక్షల విలు వైన సరకును సీజ్ చేసినట్లు జేసీ సేతు మాధవన్ తెలిపారు. రైతుల ఫిర్యాదు మేరకు సోమవారం దుకాణాన్ని తనిఖీ చేశామన్నారు. డీఏపీ, 16:16:16, ఎంఓపీ ఎరువుల బిల్లులు చెల్లిం చకుండా అమ్మకాలు చేసినట్లు గుర్తించామని చెప్పారు. ఈ- పోస్ యంత్రంలో ఉన్న నిల్వలకు, దుకాణంలో ఉన్న సరకుకు వ్యత్యాసం ఉంద న్నారు. రూ.39,650 విలువ చేసిన 23 బస్తాలు తేడా ఉండడంతో మిగతా ఎరువులు సీజ్ చేశామ న్నారు. వాటిని పక్కనున్న మరో దుకాణానికి అప్పగించామని, పూర్తిస్థాయి నివేదికను జేసీ విచారణ జరిపి రూ 15000/- జరిమానా



## హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను కలుసుకున్న పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

హిందూపురం ఎమ్మెల్యే, సినీ హీరో నందమూరి బాలకృష్ణను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంగళవారం అసెంబ్లీ సమావేశానికి హాజరైన బాలకృష్ణను స్పీకర్తో, మంత్రులు పాటు ఎమ్మెల్యేలు తన చాంబర్లో కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. అలాగే పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర వ్యక్తిగతంగా బాలకృష్ణను కలుసుకుని పార్వతీపురం నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. పార్వతీపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం అభినందనీయమని, మరింత అభివృద్ధి చేయాలని నందమూరి బాలకృష్ణ ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను సూచించారు.

## శాసన మండలి లో జిందాల్ నిర్వాసితుల గురించి గళం విప్పిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు

అమరావతి, సెప్టెంబర్ 23



శృంగవరపుకోట లో జిందాల్ కంపెనీ భూములు తీసుకుని 18 సంవత్సరాలు అయినా కంపెనీ కట్టలేదు, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు.....
రాష్ట్రం లో అభివృద్ధి పేరుతో భూములు తీసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు ఒడిగడుతున్న వైనం....
రాష్ట్రానికి, పరిశ్రమలు అవసరం, అభివృద్ధి అవసరం, ఉద్యోగాల కల్పన అవసరం..అభివృద్ధి, ఉద్యోగాల పేరుతో అసైన్డ్ భూములు తీసుకొని దశాబ్దాలు దాటినా కంపెనీ లు ఏర్పాటు కాకపోతే ప్రజల్లో అనుమానాలు, ప్రభుత్వాల పై విశ్వాసం తగ్గుతుంది.జిందాల్ నిర్వాసితుల సమస్య కి శాశ్వత పరిష్కారం చూపాలి....

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

- కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయండి.
- ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసి పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకోండి.
-కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో డయాలసిస్ యూనిట్స్ ఏర్పాటు చేయండి.
-ఎంపి వేమిరెడ్డి సహకారంతో 2 కోట్ల 50 లక్షల సిఎస్ఆర్ నిధులతో మైపాడు పి హెచ్ సి 1 కోటి రూపాయలతో ఇందుకూరు పేట పి హెచ్ సి ని అభివృద్ధి చేసాం.
- కోవూరు ఆసుపత్రికి 2 కోట్ల 85 లక్షలు బుచ్చిరెడ్డి పాళెం ఆసుపత్రికి 3 కోట్ల 24 లక్షలు కొడవలూరు పి హెచ్ సిల రీ కన్సస్ట్రక్షన్స్ కోసం నిధులు మంజూరు చేయండి.
-శాసనసభలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.
-సానుకూలంగా స్పందించిన వైద్యారోగ శాఖా మంత్రి సత్య కుమార్

కోవూరు(ఎల్లోసింగం)

కోవూరులోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ఏరియా హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయాలని కోరారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు శాసనసభలో మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రీ - కన్ స్ట్రక్షన్ చేసేందుకు 2 కోట్ల 85 లక్షలు మంజూరు చేయాలన్నారు. సంజీవిని పథకం ద్వారా రాష్టంలో ప్రతి కుటుంబానికి 25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించాలన్న లక్ష్యంతో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా వున్న సిబ్బంది కొరతను పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో శిథిలావస్థకు చేరిన గైనకాలజీ వార్డు, పురుషులు మరియు మహిళల వార్డుల నిర్మాణానికి సంబంధించి 3 కోట్ల 24 లక్షలు నిధులు కేటాయించాలని కోరారు. కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో డయాలసిస్ యూనిట్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆమె వైద్యారోగ్య శాఖా మంత్రి దృష్టికి తెచ్చారు. ఎంపి వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో వివిధ పారిశ్రామిక సంస్థల దాదాపు 5 కోట్ల సిఎస్ఆర్ నిధులతో మైపాడు, ఇందుకూరు పేట పి హెచ్ సి ల పునర్నిర్మాణం మరియు బుచ్చిరెడ్డి పాళెం సి హెచ్ సి లో వైద్య పరికరాలు సమకూర్చిన విషయాన్ని ఆమె సభలో ప్రస్తావించారు.కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం



కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో డయాలసిస్ యూనిట్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆమె వైద్యారోగ్య శాఖా మంత్రి దృష్టికి తెచ్చారు. ఎంపి వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో వివిధ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆమె వైద్యారోగ్య శాఖా మంత్రి దృష్టికి తెచ్చారు. ఎంపి వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో వివిదపారిశ్రామిక సంస్థల దాదాపు 5 కోట్ల సిఎస్ఆర్ నిధులతో మైపాడు, ఇందుకూరు పేట పి హెచ్ సి ల పునర్నిర్మాణం మరియు బుచ్చిరెడ్డి పాళెం సి హెచ్ సి లో వైద్య పరికరాలు సమకూర్చిన విషయాన్ని ఆమె సభలో ప్రస్తావించారు. కోవూరు ఆసుపత్రికి 2 కోట్ల 85 లక్షలు బుచ్చిరెడ్డి పాళెం ఆసుపత్రికి 3 కోట్ల 24 లక్షలు కొడవలూరు పి హెచ్ సిల రీ కన్సస్ట్రక్షన్స్ కోసం నిధులు మంజూరు చేయాలన్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారి విజ్ఞప్తి పై వైద్యారోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసి పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

# సామాజికన్యాయం, అందరికీ అవకాశాలు టీడీపీ నినాదం...

- కులాల దామాషా ప్రకారం అందరికీ అవకాశాలు ఇవ్వడం చంద్రబాబుగారి నైజం
- 30ఏళ్ల క్రితం చంద్రబాబు చేసిన ఆలోచననే నేడు సుప్రీంకోర్టు సమర్ధించింది
- ఇకపై మరింత స్పష్టంగా ఎస్సీ వర్గీకరణ అమలు
- ఎం.ఎస్.రాజు, మడకశిర ఎమ్మెల్యే

ఏపీ సచివాలయం / వెలగపూడి :(ఎల్లోసింగం)

సామాజిక న్యాయం, అందరికీ అవకాశాలు అనేది తెలుగుదేశంపార్టీ నినాదం అని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు గారు అన్నారు. ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన అంశంపై అసెంబ్లీలో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ.....

కులాల దామాషా ప్రకారం గౌరవించడం మన పార్టీ సాంప్రదాయం. ముఖ్యమంత్రి చంద్రబాబుగారు అందరికీ సమాన అవకాశాలు కల్పించడం ఆయన నైజం. గత 30ఏళ్లుగా జరిగిన సామాజిక ఉద్యమం, పోరాటాలు, అశు వులుబాయడం, అరెస్టులు అవ్వడం జరుగుతున్న నేపథ్యంలో 1994లో చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణను అమలు చేశారు. ఆ సమయంలో 25వేల మంది ఎస్సీ ఉపకులాల వారికి ఉద్యోగాలు వచ్చాయి. సుప్రీంకోర్టు రాష్ట్రపతి ఆర్డినెన్స్ కాదు, చట్టం చేసుకోవాలని సూచించడంతో వర్గీకరణ నిలిచిపోయింది. 30ఏళ్ల క్రితం వర్గీకరణను అమలు చేసిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండగానే సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో మరోసారి చట్టబద్దంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరగడం చాలా గొప్ప విషయం. చంద్రబాబుగారు 30ఏళ్ల క్రితం ఆలోచించిన దాన్ని నేడు సుప్రీంకోర్టు జడ్జిలు ఆలోచించడం చంద్రబాబుగారి మేధోశక్తికి నిదర్శనం. నేడు ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాత డీఎస్సీలో అన్ని ఎస్సీ ఉపకులాలకు అవకాశాలు రావడం సంతోషదాయకం. ఎస్సీ వర్గీకరణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు సంఘీభావంగా ఉన్నారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రం ఎస్సీ వర్గీకరణ అసంభవం అని చెప్పారు. ముఖ్యమంత్రి



చంద్రబాబుగారి సారథ్యంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి ఎస్సీ వర్గీకరణను స్పష్టంగా అమలు చేయాలని కోరుతున్నాను అని అన్నారు.

# వ్యవసాయ రంగంలో 15% వృద్ధి రేటు సాధించాలి

## జిల్లా కలెక్టర్ ఎస్ రాంశీసుందర్ రెడ్డి

విజయనగరం, (ఎల్లోసింగం)

జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయ, అనుబంధ శాఖల పనితీరుపై కలెక్టరేట్ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యవసాయ అనుబంధ రంగాలలో 15% వృద్ధి రేటు సాధించే విధంగా ఆయా రంగాలు కృషి చేయాలని సూచించారు. వరిసాగు పంటలలో గత ఆయా రంగాలు కృషి చేయాలని సూచించారు. వరిసాగు పంటలలో గత ఏడాది 95% లక్ష్యం సాధించగా ఈ ఏడాది 97% చేరుకుందని తెలిపారు. రాబోయే రబీ సీజన్‌కి తగిన విధంగా సాగు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సమయానికి అందేలా చర్యలు చేపడుతున్నామనితెలిపారు. చేపట్టాలన్నారు. రైతులకు ఇ-పంట బుకింగ్, ఫార్మ్ మెకానైజేషన్ (వ్యవసాయ యంత్రాలు), డ్రోన్స్ వినియోగం వంటి సదుపాయాలను విస్తరించాలని ఆదేశించారు. పశుసంవర్ధక రంగంలో పాలు, మాంసం గుడ్లు 8.4% పెరుగుదల వల్ల ఉత్పత్తిలో 15% వృద్ధి సాధించవచ్చున్నారు. ఏపీఎంఐపి పథకాలు విస్తృత పరచ్చాలన్నారు. రైతు బజార్లు, శుభ్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, రైతు బజార్లను సందర్శిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భారతి, జిల్లా ఉద్యాన అధికారి చిట్టిబాబు, జిల్లా పశుసంవర్ధక అధికారి దామోదర్ రావు, ఏపీఎంఐపి పిడి పి.ఎన్.వి లక్ష్మీనారాయణ, మార్క్ఫెడ్ డి ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్డీటీని అడ్డం పెట్టుకుని వైసీపీ రాజకీయాలు చేస్తోంది

**- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- ఆర్డీటీ సమస్య పై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లను కలిసిన జిల్లా నేతలు**

**- ఆర్డిటీని కాపాడటానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్న లోకేష్**

**- వైసీపీ ప్రజల్ని రెచ్చగొడుతోంది.. ఎవరూ నమ్మవద్దని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**

అనంతపురం (ఎల్లోసింగం)

అనంతపురం జిల్లాలో ఆర్డీటీ సంస్థని అడ్డం పెట్టుకుని వైసీపీ రాజకీయాలు చేస్తోందని..వారు చేస్తున్న ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని ప్రజలకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఆర్డీటీ సమస్య పై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లను మంత్రి సవితమ్మ, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, అమిలినేని సురేంద్రబాబు, బండారు శ్రావణి శ్రీ, పల్లె సింధూర రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. ఆర్డీటీ పై నెలకొన్న గందరగోళ పరిస్థితుల్ని మంత్రి లోకేష్ కు వివరించారు. ఈ విషయంపై ఇప్పటికే కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుగుతున్నాయని లోకేష్ జిల్లా నేతలతో అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా దీనిపై ప్రత్యేక దృష్టి సారించారన్న లోకేష్ చెప్పారు. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ అనంతపురం జిల్లాకు జీవనాడి లాంటిదని.. జిల్లాలో లక్షలాది మందికి విద్య, వైద్యం, గృహ నిర్మాణాలు, వ్యవసాయంలోవారు చేయూతనంది స్తున్నారన్నారు. ముఖ్యంగా వైద్యపరంగా వారు చేస్తున్న సేవలు ఎంతో మందికి ఉపయోగపడుతున్నాయన్నారు. ఈ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెవెన్యూవల్ చేయాలన్న అంశంపై ఇప్పటికే ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిచంద్రబాబునికలిశామన్నారు. ఆయన సూచనల మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కూడా కలిసి విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. ఇటీవల ఆర్డీటీ



నిర్వాహకులు మాంఛో ఫెర్రర్ కూడా మంత్రి నారా లోకేష్ ను కలిశారన్నారు. మంత్రి లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని.. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఇలాంటి సున్నితమైన అంశంపై గత కొన్ని రోజులుగా వైసీపీ రాజకీయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్ని రెచ్చగొడుతూ రోడ్లపై వచ్చేలా చేయాలని చూస్తోందన్నారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని.. ఆర్డీటీని కాపాడే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

# అనంతపురంలో ఆలయాల పునర్నిర్మాణాలకు సహకారం అందించండి

**- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**

**- మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర-కోదండరామ స్వామి ఆలయానికి సంబంధించి విజ్ఞప్తి**

**- ఆలయ పునర్నిర్మాణానికి రూ.4.50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి**

**- సానుకూలంగా స్పందించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

అనంతపురం (ఎల్లోసింగం)

అనంతపురం నగరంలోని ఆలయాల పునర్నిర్మాణం, ఇతర సౌకర్యాల కల్పనకు సహకారం అందించాలని.. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రి ఛాంబర్ కు వెళ్లి వినతి పత్రం అందజేశారు. నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర–కోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.4.50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి సంబంధించిన ఫోటోలను ఇతర వివరాలను మంత్రికి సమర్పించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అనుమతులు త్వరగా వచ్చేలా చూడాలని కోరారు. దేవాదాయ శాఖ నిబంధనల ప్రకారం మొత్తం అంచనా వ్యయంలో 20శాతం దాతల సహకారం తీసుకోవాలని ఉందని.. అయితే అంత మొత్తంలో దాతల నుంచి సమకూరే అవకాశం లేదన్నారు. అందుకే దాతల సహకారాన్ని దయచేసి 10శాతం తగ్గించాలని కోరారు. మిగిలిన 90శాతంకి సంబంధించి పూర్తి అంచనా వ్యయాన్ని కామన్ గుడ్ ఫండ్ నుంచి మంజూరు చేయాలని అభ్యర్థించారు. దీనిపై మంత్రి రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించారు. మొదటి రోడ్డు ఆలయంతో పాటు మిగిలిన ఆలయాలకు దేవాదాయశాఖ నుంచి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు..



# అసెంబ్లీలో కడగండి వజ్జాయిగూడ రహదారి ప్రస్తావన

## పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

సీతంపేట సెప్టెంబర్23(ఎల్లోసింగం)

సీతంపేట మండలంలో ఆదివాసీలు తమఅటవీఉత్పత్తులు వారపు సంతల్లో తీసుకొచ్చి అమ్ముకోవడానికి అతి ప్రధానమైన రహదారులైన కోడిసజంక్షన్ నుండి కడగండి. వజ్జాయిగూడ గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మంగళవారం ఆర్అండ్ బి మంత్రి దృష్టికి శాసనసభ సమావేశాల్లో ఈ అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళి ్లప్రస్తావించారు. ఈ రహదారులు ఆర్ అండ్ బి శాఖపరిధిలో ఉండడం వలన ఈ ప్రాంత ప్రజలు రహదారి గుంతల మయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీటిని మెరుగుపరిచి రహదారికి అవసరమైన నిధులు మంజూరు చేసి ఈప్రాంత ప్రజలకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ రహదారి మెరుగుపడితే ఈ ప్రాంత గిరిజనులు మైదాన ప్రాంతాలకు దూర భారం తగ్గి తమఅటవీ ఉత్పత్తులు అమ్ముకోవడానికి వీలు కలుగుతుంది అన్నారు. దీంతోపాటు వజ్జాయిగూడలో సచివాలయం సేవలు విస్తృతం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ రహదారి మెరుగుపడితే 100గ్రామాల వరకు ఆదివాసీలకు



ప్రయోజనం కలుగుతుందన్నారు.

# డిజిటల్ తెర ద్వారా మలేరియా డెంగ్యూ అవగాహన

సీతంపేట సెప్టెంబర్ 23(ఎల్లో సింగం)

సీతంపేట మండలంలో డిజిటల్ తెర ద్వారా మలేరియా డెంగ్యూ వ్యాధులపై గిరిజనులకు అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా మలేరియాఅధికారి పీవీ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం తాడిపాయి. కిల్లాడ దోను బాయి. దారపాడు గ్రామాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్అధికారి జె .మోహన్ రావు. అసిస్టెంట్ మలేరియాఅధికారి శ్రీనివాసరావు. ఎంటి.స్.ఎన్ .ఝాన్సీరాణి. ఏపీఎంకమలాకుమారి తదితరులు పాల్గొన్నారు.



# వెలపర్తిపాడు,మేడికొండూరు మండలంలో స్వస్థ నారి పరివార్ అభియాన్ వైద్య శిబిరం

## డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం.





వెలపర్తిపాడు,మేడికొండూరు మండలంలో స్వస్థ నారి పరివార్ అభియాన్ వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం పాల్గొని మాట్లాడుతూ స్త్రీలకు వచ్చేటటువంటి క్యాన్సర్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రజలకు క్యాన్సర్లపై అవగాహన ఉంటే ప్రాథమిక దశలోనే క్యాన్సర్ కు చికిత్స సులభతరం అవుతుందని ప్రజలందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మరియు ముఖ్యంగా స్త్రీలు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని గర్భవతుల గురించి వారు తీసుకోదలిచిన సమతుల్యమైన ఆహారం కాన్పు అయ్యేవరకు వారు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వారివారికి వేసేటటువంటి వ్యాక్సిన్ ల గురించి వివరించడం జరిగిందని గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం అన్నారు. ఈ కార్యక్రమంలో బీపీ,షుగరు మరియు రక్త పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు మందులు సరఫరా చేయడం జరిగిందని అన్నారు.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ





**తిరుమల, సెప్టెంబర్ 23(ఎల్లో సింగం)**
తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు. ఇందులో భాగంగా శ్రీవారి తరపున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు.

**విశిష్టత..**
వైఖానస ఆగమంలో అంకురార్పణ ఘట్టానికి విశేష ప్రాధాన్యముంది. విత్తనాలు మొలకెత్తడాన్ని అంకురార్పణ అంటారు. ఉత్సవాలు విజయవంతం కావాలని సంకల్పించడంతో పాటు స్వామివారి ఆశీస్సులు పొందడమే ఈ ఘట్టం ఉద్దేశం.

**సూర్యాస్తమయం తరువాతే..**
మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే సూర్యుడు అస్తమించిన తరువాతే అంకురార్పణ నిర్వహిస్తారు. జ్యోతిష శాస్త్ర సిద్ధాంతాల ప్రకారం చంద్రుడిని 'సస్యకారక' అంటారు. ఈ కారణంగా పగటివేళఅంకురాలను ఆరోపింపచేయడం తగదు. సాయంత్రం వేళ మంచి ముహూర్తంలోఅంకురార్పణ నిర్వహిస్తారు. అంకురార్పణంలో పలు పవిత్ర విత్తనాలు నాటడం తెలిసిందే. అంకురార్పణంలో నాటే విత్తనాలు బాగా మొలకెత్తుతాయి. విత్తనాలు బాగా మొలకెత్తడం వల్ల ఉత్సవాలు కూడా గొప్పగా నిర్వహించబడతాయి.

**అంకురార్పణ క్రమం..**
విత్తనాలు నాటేందుకు పాలికలు అనే మట్టి కుండలను వినియోగిస్తారు. యాగశాలలో ఈ మొత్తం కార్యక్రమం నిర్వహిస్తారు. అత్రి అనే మహర్షి తన 'సమూర్తార్చన అధికరణ' అనే గ్రంథంలో అంకురార్పణ క్రమాన్ని రచించాడు.అంకురార్పణ జరిగే రోజు మధ్యాహ్నం వేళ విత్తనాలను కొత్త పాత్రలో నీటిలో నానబెడతారు. అంకురార్పణ నిర్వహించే ప్రదేశాన్ని ఆవు పేడతో అలంకరిస్తారు. ఇక్కడ అంకురార్పణ నిర్వహించే ప్రదేశాన్ని ఆవు పేడతో అలంకరిస్తారు. ఇక్కడ బ్రహ్మపీఠాన్ని ఏర్పాటుచేస్తారు. ఆ తరువాత మంట ద్వారా బ్రహ్మ, గరుడ, శేష, సుదర్శన, వక్రతుండ, సోమ, శంత, ఇంద్ర, ఇసాన, జయ అనే దేవతలను ఆహ్వానిస్తారు.ఆ తరువాత భూమాతను ప్రార్థిస్తూ పాలికలను మట్టితో నింపుతారు. చంద్రుడిని ప్రార్థిస్తూ అందులో విత్తనాలు చల్లి నీరు పోస్తారు. ఈ పాలికలకు నూతన వస్త్రాన్ని అలంకరించి పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం సోమరాజ మంత్రం, వరుణ మంత్రం, విష్ణుసూక్తం పఠిస్తారు. ప్రతిరోజూ ఈ పాలికల్లో కొద్దిగా నీరు పోస్తారు. ఈ మొత్తం కార్యక్రమం వేదమంత్రోచ్చారణ, మంగళవాయిద్యాల నడుమ సాగుతుంది.ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, టీటీడీ పాలకమండలి సభ్యులు ,డాలర్ దివాకర్ రెడ్డి, భాను ప్రకాష్ ,పనబాక లక్ష్మి, శాంతారామ్ ,ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సాగునీటి సదుపాయం కల్పించండి

## ఎమ్మెల్యే బేబినాయన

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
బొబ్బిలి నియోజకవర్గంలో బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలాలలో కొంతమంది రైతాంగం కేవలం వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారని, వెసులుబాటు ఉన్నచోట చెక్ డ్యామ్ లు నిర్మించి, తద్వారా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం సహకరించాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన కోరారు. మంగళవారం అసెంబ్లీ సమావేశం సందర్భంగా అసెంబ్లీ లాబీలో ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి ప్రతి ఎమ్మెల్యే కి కొంత నిధులు కేటాయిస్తే మంచిదని అన్నారు, కొన్ని సమస్యల పరిష్కారానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు, అందుకు స్పందించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఎమ్మెల్యే బేబినాయన ను మంచి ప్రశ్న అడిగారని అభినందించారు, ఈ విషయాన్ని గురించి రాష్ట్ర



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆర్థికమంత్రి ల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ విషయమై ప్రభుత్వం ఆర్థిక వెసులుబాటు కల్పిస్తే సంతోషిస్తానని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు.

# దుర్గామాత ఆశీస్సులు అందరి పై ఉండాలి

## దసరా ఉత్సవాల్లో దుర్గాదేవి అమ్మవారిని దర్శించిన ఎమ్మెల్యే

## ఎం. శిరీషదేవి విజయ్ భాస్కర్...




**రంపచోడవరం సెప్టెంబర్ 23 (ఎల్లో సింగం ప్రతినిధి):**
కనకదుర్గ మాత ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఎల్లపుడూ ఉండాలని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీషదేవి విజయ్ భాస్కర్ ఆకాంక్షించారు. మంగళవారం దసరా మహోత్సవ ము సందర్భంగా విజయవాడలోని కనక దుర్గాదేవి అమ్మ వారిని రాష్ట్ర మహిళా శాసనసభ్యులు మరియు మంత్రులుతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే అమ్మ కనక దుర్గాదేవి మాత అని కొనియాడారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని దానికి ఆ తల్లి చల్లని దీవెనలు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే లాంచనంగా మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆమెతో పాటూ మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, ప్రభుత్వ విప్ జగదీశ్వరి, శాసన సభ్యులు వరుపుల సత్య ప్రభ, తదితరులు పాల్గొన్నారు.

# డోలీ గ్రామాలకు తొలి ప్రాధాన్యత : కలెక్టర్


**సీతంపేట సెప్టెంబర్23(ఎల్లోసింగం)**
సీతంపేట ఐటిడిఎ ద్వారా చేపడుతున్న రోడ్డు పనుల్లో డోలీగ్రామాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ రెడ్డిఅన్నారు. మంగళవారం ఐటిడిఎ అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో పదోతరగతి పాసైన విద్యార్థులు తప్పనిసరిగా ఇంటర్ లో చేరేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల్లో మెనూ పక్కాగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన నిరుద్యోగ యువతకు స్కిల్ శిక్షణలు ఏర్పాటుచేయాలనిఆదేశించారు.విద్యార్థులను చదువుతో పాటుక్రీడల్లో కూడా ప్రోత్సహించాలని సూచించారు. వైద్యశాఖకు సంబంధించిమలేరియా, టిబి, డెంగీ వంటి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలనిసూచించారు. 50 పీవిటిజీ హెరీమ్ స్టేలు లక్ష్యం కావాలి ఐటిడిఎలో పర్యాటకుల కొరకు 50 పీవిటిజీ హెరీమ్ స్టేలనుసిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అడాలివ్యూపాయింట్ సందర్శన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు.సీతంపేట చుట్టు పక్కల సుందరమైన ప్రదేశాలున్నాయని, అయితే వచ్చేపర్యాటకులు బస చేసేందుకు వీలుగా అవసరమైన వసతుల్లేవని అన్నారు.ఇందుకోసం ఈ ఏడాది ఐటిడిఎ ద్వారా వ్యూ పాయింట్స్, జలపాతాలుచుట్టుపక్కల 50 పీవిటిజి హెరీమ్ స్టేలను నిర్మించేలా కార్యాచరణప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందుకు స్థానిక యువతకురుణాలు మంజూరుచేయాలని, పర్యాటకులఆయన అధికారులతో మాట్లాడారు.సీతంపేట చుట్టు పక్కల సుందరమైన ప్రదేశాలున్నాయని, అయితే వచ్చేపర్యాటకులు బస చేసేందుకు వీలుగా అవసరమైన వసతుల్లేవని అన్నారు.ఇందుకోసం ఈ ఏడాది ఐటిడిఎ ద్వారా వ్యూ పాయింట్స్, జలపాతాలుచుట్టుపక్కల 50 పీవిటిజి హెరీమ్ స్టేలను నిర్మించేలా కార్యాచరణప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇందుకు స్థానిక యువతకురుణాలు



మంజూరుచేయాలని, పర్యాటకుల కొరకు ప్రత్యేక శిక్షణ ఇప్పించాలనికలెక్టర్ ఆదేశించారు. ఆడలి వ్యూ పాయింట్ అతి సుందరమైన ప్రాంతమని,పర్యాటకులను ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని సహజ సిద్ధంగా తీర్చిదిద్దాలనిసంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అత్యుత్తమపర్యాటక ప్రదేశాల్లో ఒకటని, జిల్లా యంత్రాంగం మంచి పర్యాటక కేంద్రంగాగుర్తించి కొన్ని సౌకర్యాలు కల్పించిందని అన్నారు. వ్యూ పాయింట్లోకాంక్రీటుతో కట్టిన కట్టడాలు కన్నా వెదురుతో చేసిన కట్టడాల వల్లసహజసిద్ధంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇందుకు సంబంధించినప్రణాళికలు సిద్ధం చేసి వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసేలా చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా పర్యాటకఅధికారిఎన్.నారాయణరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ రమాదేవి, డిఇ నాగభూషణం,ఎపిఒ చినబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పలుపత్ర ద్రావణంతో సర్వరోగ నివారణ...

**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**
మండలంలోని నారాయణప్ప వలస గ్రామంలో సామూహికంగా పలుపత్ర ద్రావణం తయారు చేశారు.ఈ పలుపత్ర ద్రావణం వలన వరి, పత్తి గాని ఏ విధమైన పంటలకు



ఉపయోగించడం వలన నివారణ మరియు మొక్క బలంగా తయారవుతుందని మాస్టర్ ట్రైనర్ శ్రీను రైతులకు అవగాహన కల్పించారు. అగ్రికల్చరల్ అసిస్టెంట్ అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ కషాయాలు వలన ఆహారం తినడం వలన ఆరోగ్యకరంగా ఉంటామని తెలిపారు.యూనిట్ ఇన్ ఛార్జ్ తులసి మాట్లాడుతూ ప్రతి ఆకు ఏ విధంగా ఉపయోగపడుతుందో రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో భారీ ఎత్తున రైతులు ఐ సి ఆర్ పి కృష్ణవేణి, పార్వతి, శిరీష పాల్గొన్నారు..

# సహజ సిద్ధంగా అడాలి వ్యూ పాయింట్

## జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి





**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

అడాలి వ్యూ పాయింట్ అతి సుందరమైన ప్రాంతమని, పర్యాటకులను ఆకర్షించేలా ఈ ప్రాంతాన్ని సహజ సిద్ధంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సీతంపేట వద్ద గల అడాలి వ్యూ పాయింట్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యుత్తమ పర్యాటక ప్రదేశాల్లో ఒకటని, జిల్లా యంత్రాంగం మంచి పర్యాటక కేంద్రంగా గుర్తించి కొన్ని సౌకర్యాలు కల్పించిందని అన్నారు. అయితే ప్రకృతి సిద్ధంగా ఉండి, ఆహ్లాదకర వాతావరణంలో ఉండే ఈ వ్యూ పాయింట్ లో కాంక్రీటుతో కట్టిన కట్టడాలు కన్నా వెదురుతో చేసిన కట్టడాల వలన సహజసిద్ధంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయడం వలన విశేషంగా పర్యాటకులను ఆకట్టుకుంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసి వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విచ్చేసే పర్యాటకులకు అవసరమైన అన్ని వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అంతకుముందు పాలకొండ మునిసిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన పట్టణాభివృద్ధికి అవసరమైన టౌన్ యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేయాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. మునిసిపల్ పరిధిలో ఉండే చెరువులను అభివృద్ధి చేయాలని, చెరువుల చుట్టూ మొక్కలను నాటి సుందరమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలని అన్నారు. అలాగే చెరువుల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేయడం వలన పాదచారులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. మునిసిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది అందరూ పనివేళల్లో ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వివిధ విభాగాలను తనిఖీ చేసిన కలెక్టర్, విధులు నిర్వహిస్తున్న అధికారులకు సంబంధించిన చార్టులను ప్రజలకు తెలిసేలా ఉంచాలని అన్నారు.ఈ పర్యటనలో పాలకొండ సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్,జిల్లాపర్యాటక అధికారి ఎన్.నారాయణరావు, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ రమాదేవి, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ నాగభూషణం, ఏపీఓ చినబాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# గంగులయ్య ప్రమాణ స్వీకారంకి హాజరైన రంపచోడవరం ఎమ్మెల్యే

## జానపద కళలు పరిరక్షించుకోవాలి... ఎమ్మెల్యే. - శిరీష దేవి విజయ్ భాస్కర్

**రంపచోడవరం సెప్టెంబర్ 23 (ఎల్లో సింగం ప్రతినిధి):**

జానపద కళలను పరిరక్షించు కోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ ఎం. శిరీషదేవి విజయ్ భాస్కర్ అన్నారు. రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ నూతన చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయవాడ హరిత బెర్మ్ పార్క్ లో మంగళవారం ప్రభుత్వ అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన వంపూరి గంగులయ్యను దుస్సాలువతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ పదవి ఏజెన్సీ ప్రాంతానికి కేటాయించటం చాలా శు భపరిణామమన్నారు. ఎందుకంటే జానపదాలు అనేవి జ్ఞానపదాలు అని చెప్పాలి ఎందుకంటే ఆయా జానపద కలల్లో అనేక విలువైన సమాచారం ఉందన్నారు. ప్రాముఖ్యంగా జానపదాలు గిరిజన ప్రాంతాల్లోనూ పల్లెల్లోనూ పుట్టినవే అన్నారు. వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని అవి భారతీయ ఆదివాసీ సంస్కృతి తో ముడిపడి ఉన్నాయన్నారు.



అలాంటి అకాడమీకి చైర్మన్ గా వంపూరి గంగులయ్య ను రాష్ట్ర ప్రభుత్వం నియమించటం మన గిరిజన ప్రాంతానికి కూటమి ప్రభుత్వ గుర్తింపు అన్నారు. కార్యక్రమంలో పర్యాటకశాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ రంపచోడవరం జనసేన పార్టీ నియోజకవర్గ పాయింట్ అఫ్ కాంటాక్ట్ రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

## ప్రత్యేక వైద్య శిబిరాలతో మెరుగైన వైద్యసేవలు,ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు

### ఆర్.బి.ఎస్.కె పిఓ డాక్టర్ జగన్ మోహన్





**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**

పార్వతీపురం మండలం పెదబొండపల్లి గ్రామం లో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాల కార్యక్రమాలు ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి,ఆరోగ్య అవగాహన కల్పించాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. పెదబొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్ల వద్ద అందజేస్తున్న వైద్య పరీక్షలు పరిశీలించారు.వైద్య శిబిరాన్ని ఎంత మంది ప్రజలు వినియోగించుకున్నారు, ఆరోగ్య సమస్యలు,చికిత్సా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలన్నారు.మహిళల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరంలో ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాదులు బిపి,షుగర్,క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, మహిళలు, కిశోర బాలికల్లో రక్తహీనత గుర్తించే పరీక్షలు,గర్భిణీలకు,పిల్లలకు వైద్య పరీక్షలు,పోషకాహార ఆవశ్యకత,ఆరోగ్య జాగ్రత్తలపై కౌన్సిలింగ్,క్షయ నిర్ధారణ పరీక్షలు,సికిల్ అనీమియా పరీక్షలు,పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు,ఆయుష్ వైద్య సేవలు,ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, పిఎంజెఎవై సేవలు, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం మొదలగు సేవలు వైద్య శిబిరంలో అందజేయాలన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ షెడ్యూల్ ప్రకారం అక్టోబర్2 వరకు ఆ యా పరిధిలో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని,ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారులు డా జి.ధరణి,డా పి.ఎల్. గోపాలకృష్ణ,స్పెషలిస్ట్ వైద్యులు డా.కామేశ్వరి,డా.భరత్ చంద్ర,డా.రమ్య,ఆయుష్ వైద్యులు డా.సుశీల,డెమో సన్యాసిరావు,సూపర్వైజర్స్ వెంకట నాయుడు, జయలక్ష్మి ,శంకర్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం !



**బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-**

ప్రముఖ ఆయుర్వేద పితామహుడు ధన్వంతర స్వామి జయంతిని పురస్కరించుకొని మంగళవారం అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం బాడంగి సిహెచ్ సి ఆయుర్వేద వైద్యాధికారిని శెట్టి ఉమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాడంగి సి హెచ్ సి లో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆమె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా మహిళలకు ఎదురవుతున్న ఆరోగ్య సమస్యల పైన తీసుకోవలసిన జాగ్రత్తల పైన మహిళలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. మహిళలు నిరంతరం వత్తడితో ఉంటారని వారు వ్యాయామంతో పాటు యోగా వంటి కొద్దిపాటి వ్యాయామం చేస్తే వారి ఆరోగ్యానికి రక్షణగా ఉంటుందని అన్నారు. ప్రధాన ప్రధానంగా మహిళలలో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని దాని నివారించేందుకు ఎక్కువగా ఆకుకూరలు కూరగాయలు తినాలని ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు..

# ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరిచిపోకూడదు

## సౌమ్య




ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరిచిపోకూడదు అనేది పెద్దలు చెప్పిన మాట ఈ క్రింద ఫోటో దానికి అద్దం పడుతుంది తాను చదువుకున్న పాఠశాల వారి మరో శాఖకు వెళ్ళే దారిలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు తన శిష్యురాలు ప్రస్తుత ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య గారి దృష్టికి తీసుకువచ్చారు పాఠశాల యాజమాన్యంఏదో అందరిలానే చేస్తామని మాట ఇవ్వడం కాదు దానిని ఆచరణలో పెట్టి పక్కా సిమెంట్ రోడ్డు నిర్మించి తను ఇంత స్థాయికి ఎదగడానికి కారణమైన ఉపాధ్యాయుల ఆశీస్సులు, తాము పడుతున్న ఇబ్బందికి శాశ్వత పరిష్కారం చూపిన విద్యార్థుల అభినందనలు అందుకున్నారు సౌమ్య

ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య గారి దృష్టికి తీసుకువచ్చారు పాఠశాల యాజమాన్యంఏదో అందరిలానే చేస్తామని మాట ఇవ్వడం కాదు దానిని ఆచరణలో పెట్టి పక్కా సిమెంట్ రోడ్డు నిర్మించి తను ఇంత స్థాయికి ఎదగడానికి కారణమైన ఉపాధ్యాయుల ఆశీస్సులు, తాము పడుతున్న ఇబ్బందికి శాశ్వత పరిష్కారం చూపిన విద్యార్థుల అభినందనలు అందుకున్నారు సౌమ్య

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాకతో అంబరాన్ని అంటిన సంబరాలు

- మంత్రి సీతక్కమరియు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో
- ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులకు, ఎంపీ లకు,ఎమ్మెల్యేలకు, ఘన స్వాగతం
- బహిరంగ సభలో మంత్రి సీతక్క





ములుగు జిల్లా ఎల్లో సింగం

సమ్మక్క సారలమ్మ తల్లి మరో వెయ్యేళ్ళ పాటు మన దేవతల కీర్తి నిలిచిపోయేలా అభివృద్ధి పనులు చేపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు మేడారం అభివృద్ధి కోసం ఇప్పటివరకు ఈ ముఖ్యమంత్రి కూడా ఇక్కడికి రాలేదు ఆదివాసి ఆచారాలు సాంప్రదాయాల ప్రకారం నిర్మాణాలు చేపట్టేందుకు స్వయంగా రేవంత్ రెడ్డి ఇక్కడికి రావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టం సమ్మక్క సారలమ్మ తల్లుల త్యాగాలు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా మేడారం అభివృద్ధి ప్రణాళిక ను సీఎం ఖరారు చేశారు ఈరోజు నా జన్మ ధన్యమైన రోజు అధికార హోదాలో మేడారం జాతరను నిర్వహించుకునే అవకాశం కల్పించాలని ఆ తల్లులకు మొక్కుకున్న ఆ తల్లుల దీవెనతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. నాకు మంత్రిగా సేవ చేసే అవకాశం దక్కింది వెయ్యేల పాటు మేడారం కీర్తి నిలిచిపోయేలా అభివృద్ధి చేపట్టాలని సీఎంకు విజ్ఞప్తి చేయాలనుకున్న కానీ నేను అడగకముందే సీఎం రేవంత్ రెడ్డి.స్వయంగా ముందుకు వచ్చి మేడారం గుడిని అభివృద్ధి చేస్తామని చెప్పారు అడగగానే అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చారు ఇంతకంటే గొప్ప అవకాశము, అదృష్టము మరొకటి ఉండదుసమ్మక్క సారలమ్మ గుడి బాగుంటే ప్రజలంతా బాగుంటారు మన దేవతలు సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెన సకల జనుల మీద ఉంటుంది అదే సంకల్పంతో రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ గా ఇక్కడినుంచి పాదయాత్ర మొదలుపెట్టారు తల్లుల దీవెనలతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు ముఖ్యమంత్రి హోదాలో సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి కోసం సీఎం రావడం ఇక్కడి ప్రజల అదృష్టం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ఇక్కడి ప్రజలంతా సహకరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేస్తున్నఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రామ్ రెడ్డి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజ సూర్య ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బనోత్ రవి చందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జీవనశైలి మార్పుతో జబ్బులనును నియంత్రణ చేయవచ్చు

కలికిరి. ఎల్లో సింగం

చక్కటి జీవనశైలి పాటిస్తే రక్తపోటు,షుగర్, క్యాన్సర్, గుండెజబ్బులు, పక్షవాత ము వంటి జబ్బులను నియంత్రణ చేసుకోవచ్చును మేడి కుర్తి పీ. హెచ్. సి. వైద్యులు డాక్టర్ కావ్య గంధ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. యల్లం పల్లి గ్రామం లో స్వస్థ నారీ సశక్త పరివార్ (ఆరోగ్య మహిళ శక్తి వంత మైన కుటుంబం) కార్యక్రమము ను స్థానిక సర్పంచ్ రెడ్డిరామ్ రిబ్బన్ కత్తరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు హాజరైన ప్రజలకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ లిఫెస్టైల్ మార్పు గురించి అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఉన్న యాంత్రిక జీవనం లో ప్రతీ ఇంటిలో సగటున ఒక బి. పి, షుగర్ రోగి ఉన్నారని అన్నారు. ఈ జీవన శైలి లోపం వల్ల వచ్చు వ్యాధులు బి. పి, షుగర్, గుండె జబ్బులు, కాన్సర్స్, పక్ష వాతం, స్తులకాయం, వీటికి కారణాలు వంశపారంపర్యంగా కూడా వచ్చే అవకాశం యాభై శాతం ఉంది మరియు ఎక్కువ ఒత్తిడికి గురి కావడం, ఆలోచనలు, ఆతృత, ఉప్పు ఎక్కువ వాడకం, సరైన వ్యాయామం లేక పోవడం, అతిగా తినడం, ఎక్కువ మాంసాహారం తినడం, నీరు తక్కువగా త్రాగడం వంటి పరిస్థితులు, పట్టణ వాతావరణం వంటివి దోహదం చేస్తాయి. కావున ఈ రకపు జీవన శైలి లోప వ్యాధులు రాకుండా లేదా నియంత్రణ చేసుకోవడానికి ఆరోగ్యకరమైన జీవన శైలి అలవాటు చేసుకోవాలి అనగా రోజు ఆసనాలు చేయడం, అరగంట నడక, అరగంట యోగ చేయడం, ఎక్కువ నీరు త్రాగడం, ఆకుకూరలు, కాయగూరలు తినడం,



మాంసాహారం తక్కువగా తినడం, పోగాకు, కట్టుపొడి, చుట్టలు బీడీ, సిగరెట్ లు త్రాగారాదు, నమలరాదు. ఆల్కహాల్ త్రాగరాదు అని తెలిపారు. అనంతరం యోగ ప్రాధాన్యత గురించి కూడా తెలిపారు.అనంతరం గర్భిణీ లకు పౌష్టికాహారం సర్పంచ్, వైద్యులు పంపిణీ చేశారు. పౌష్టికాహార ప్రాముఖ్యత పై అవగాహన కల్పించి అందచేశారు.కీటక జనీత వ్యాధులు, అందరికి కాన్సర్ పరీక్షలు కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. అనంతరం స్వస్థ నారీ ప్రతిజ్ఞ మహిళల భాగస్వామ్యం తో చేయించారు. ఈ కార్యక్రమం లో సి. హెచ్. ఓ శా %శీ%తకుమారి, సబ్ యూనిట్ అధికారి ముజీబ్, పర్యవేక్షకులు సుధాకర్, గిరిజ,ఎమ్. ఎల్. హెచ్. పి షహీదా, పావని, నాగవేణి, కృష్ణ కుమారి, ఏ. ఎన్. ఎమ్ రాజేశ్వరి,, పురుష ఆరోగ్య కార్యకర్త జగన్మోహన్, అంగన్వాడీ టీచర్స్ శాంతమ్మ, ప్రశాంతకుమారి, నాగరత్న, సుమలత, రెడ్డెమ్మ, శంషాద్ బి ఆశాకార్యకర్తలు మాంజలా, సుమలత, ఖాదర్ బి, ప్రజలు, పాల్గొన్నారు.

## ఘనంగా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం ఏరియాలోని పి.వి.కే మైన్, వీ.కే ఓ.సి.పి కోల్ మైన్, సత్తుపల్లి లోని జే.వి.ఆర్.ఓ.సి.పి, కిష్టారం ఓ.సి.పి, జే.వి.ఆర్ సి.ఎస్.పి,మరియు డిపార్ట్మెంట్స్ ఏరియా వర్క్ షాప్,ఆర్.సి.హెచ్.పి,సివిల్ డిపార్ట్మెంట్, ఏరియా స్టోర్స్, జీ.ఎం,ఆఫీస్,యస్ %డ% పి.సి, మరియు కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ లలో ఐఎన్టియు సి ఫిట్ కార్యదర్శుల అధ్యక్షతన, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, సెంట్రల్ కమిటీ మరియు బ్రాంచ్ కమిటీ, ఆర్గనైజర్స్, ఆల్ కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి.రజాక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే మైన్స్, ఓ.సి.పి, సత్తుపల్లి జేవిఆర్ఓసిపి, మరియు కిష్టారం ఓసిపిలలో మరియు డిపార్ట్మెంట్లల్లో రజాక్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది, అలాగే అనాధాశ్రమం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ నందు మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, మైన్స్ ఓ.సి.పీ.మరియు డిపార్ట్మెంట్లలో కేక్ కట్ చేసి అందరూ ఉద్యోగులకు ఇవ్వడం జరిగింది, అలాగే పి.వి.కే -5 షాఫ్ట్ లో క్యాంటీన్ టీ టిఫిన్స్ మరియు ఏరియా వర్క్ షాప్ నందు టీ మరియు టిఫిన్స్ ఉద్యోగులందరికీ ఫ్రీగా ఇవ్వడం జరిగింది, అనంతరం కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ ఇవ్వడం జరిగింది, యూనియన్ నాయకులు , కార్యకర్తలు ఉద్యోగస్తులందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ నాయకత్వంలో వారి అడుగుజాడల్లో నడుస్తూ రజాక్ ఉద్యోగస్తులకు ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ముందుండి సమస్యలను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు, ఉద్యోగులకు ఏ ఆపద వచ్చిన నేనున్నానని ముందుకు వచ్చి సమస్య పరిష్కారం అయ్యేదాకా వదిలిపెట్ట ని మంచి మనసున్న నాయకుడు,ఏ ఎన్నికైన వారు ముందుండి గెలిపించడంలో పెద్దన్న పాత్ర వహిస్తారని, అలుపెరుగని యోధుడు, ఎవరికి అవసరం వచ్చినా నీతి నిజాయితీ నిబద్ధతతో వారు సేవలందిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఇంకా మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవా లని ఆ భగవంతుని కోరుచున్నాము,.ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి యూనియన్ నాయకులు చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ట్రెజరర్, సెంట్రల్ కమిటీ మెంబర్స్, బ్రాంచ్ కమిటీ మెంబర్స్, ఫిట్ కార్యదర్శులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, సేఫ్టీ కమిటీ మెంబర్స్, మైన్స్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, ఆల్ కమిటీ మెంబర్స్, మరియు డివిల్ఆర్ కార్మికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగస్తులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాలన్నిటిని విజయవంతం చేశారు

## స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### సిఐటియు డిమాండ్

### పార్వతీపురం కమిషనర్ కు వినతిపత్రం అందించిన నాయకులు

పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పట్టణంలో గల స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కరువైందని, వెంటనే వాటిపై దృష్టి సారించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పార్వతీపురం స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరాజుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ మాట్లాడుతూ పట్టణంలో రాయగడ రోడ్డు చివరన లెప్రసీ కాలనీకి దగ్గరలో గల స్మశానం, రామాపురం కాలనీ చివరన గల రెండు స్మశానాలు, రెడ్డి వీధి చివరన గల స్మశానం, బెలగాం చర్చి వీధి



చివరన గల స్మశానం, టౌన్ రైల్వే గేట్ ప్రక్కన గల స్మశానం మరియు వివిధ స్మశానాల్లో బోర్లు పూర్తిగా పాడైనాయని, రోడ్లు పూర్తిగా లేవని తెలిపారు. ఇప్పటికే పట్టణంలో ప్రభుత్వం కేటాయించి గుర్తింపు పొందిన 16 స్మశానాల్లో 14 మాత్రమే మిగిలి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిలో కూడా రోడ్లు, స్మశాన స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని పేర్కొన్నారు. కావున ఇకనైనా అధికారులు చిత్తశుద్ధితో స్పందించి పట్టణంలో గల స్మశానవాటికల్లో రోడ్లు వేయాలని, బోర్లు తీయాలని, విశ్రాంతి కొరకు షెడ్లు వేయాలని, గేట్లు, ప్రహరీ గోడలు నిర్మించాలనిస్మశాన స్థలాలు కబ్జాలకు గురవుతున్నాయని పేర్కొన్నారు. కావున ఇకనైనా అధికారులు చిత్తశుద్ధితో స్పందించి పట్టణంలో గల స్మశానవాటికల్లో రోడ్లు వేయాలని, బోర్లు తీయాలని, విశ్రాంతి కొరకు షెడ్లు వేయాలని, గేట్లు, ప్రహరీ గోడలు నిర్మించాలని, , స్మశాన వాటికల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కేటాయించి కృషి చేయాలని అలాగే కబ్జాదారులపై తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.రాజశేఖర్, పి.గాంధీ, పి.వరదరాజు, జె.సత్తిరాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో 27వ తేదీన ప్రకాశం స్టేడియంలో బతుకమ్మ ప్రధాన వేడుకలు, ఫ్యామిలీ డే

## జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సెప్టెంబర్ 25వ తేదీన కొత్తగూడెం లోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో, అదే విధంగా సెప్టెంబర్ 27వ తేదీన కార్పొరేట్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో బతుకమ్మ ఫంక్షన్ నిర్వహణ ఏర్పాట్లపై జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ%ొ% తెలంగాణలో అతిపెద్ద పండుగ అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని సెప్టెంబర్ 25వ తేదీన సింగరేణి ప్రధాన కార్యాలయంలో, అదే విధంగా సెప్టెంబర్ 27వ తేదీన కార్పొరేట్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆద్వర్యంలో కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు బతుకమ్మ ప్రధాన వేడుకలు మరియు ఫ్యామిలీ డే నిర్వహించడం జరుగుతుందని తెలియజేసారు. ఈ ప్రధాన వేడుకలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి మొదటి, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలియజేసారు. తెలంగాణ సంస్కృతి మరియు సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సెక్యూరిటి, సివిల్, ఎలెక్ట్రికల్, ట్రాన్స్ పోర్ట్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో పాల్గొనే ఆడపడుచులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు తీసుకోవాలని, బతుకమ్మ పండుగను ఘనంగా సంప్రదాయ పద్ధతిలో నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(ఈ అండ్ ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, డిజిఎం( పర్సనల్) లు బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, డివై.సిఎంఓ కాళేశ్వర రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్



హుస్సైన్, ఎస్ఈ(ఈ అండ్ ఎం) ఆర్.వి.రామ శేషయ్య, ఏఈ(సివిల్) ఎస్.కరుణాకర రెడ్డి, జూనియర్ ఇన్స్పెక్టర్ డి.నారాయణ రెడ్డి, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు , స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎంసి. పోస్ నెట్ తదీతరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠినచర్యలు

**- రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**- దుమ్ముగూడెం,బూర్గంపాడు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్. ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.దుమ్ముగూడెం మరియు బూర్గంపాడు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించారు.పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.నిత్యం ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.కోడిపందాలు,పేకాట,బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ ప్రదేశంలో “నేను సైతం” కార్యక్రమంలో భాగంగా ప్రజలను భాగస్వాములను చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు.ˉ ఎండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు .సైబర్ నేరగాళ్లు చేస్తున్న



మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.గంజాయి వంటి మత్తు పదార్థాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించి,నిత్యం అట్టి ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం సమావేశం



జాతీయ బిసి సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు సమాధి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత రామ్ , యువజన జిల్లా అధ్యక్షులు పవన్ జిల్లా అధ్యక్షరాలు అరుణ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట జ్యోతి, జిల్లా కార్యదర్శి లక్ష్మి, అచారి అనేక మంది నెల్లూరు జిల్లా ముఖ్య రాష్ట్ర జిల్లా నగర నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథులుగా జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ యలగాల నూకానమ్మ యాదవ్ జాతీయ ప్రధాన కార్యదర్శి. షణ్ముఖం బిసి సంఘ సలహా దారులు S.S యాదవ్ జాతీయ శెక్రటరీ జనరల్ అంగిరేకుల ఆదిశేషు గారురాష్ట్ర సెకరేటరి జనరల్ బడబాగ్ని రమణ రాజు పాల్గొన్నారు. ముఖ్య నాయకులు మాట్లాడేరు. అనంతరం సుమారు యాభై మంది మహిళలు, యాభై మంది యువకులను బిసి కండువా కప్పి సంఘంలోకి చేర్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో తోటకూర సూర్యనారాయణ, తమ్మిన దుర్గారావు, లింగంపల్లి మెహన్ రావు అనేకమంది బిసి నెల్లూరు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## కొత్తగూడెంలో 10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం. కూలీలేన్ ప్రభుత్వ పాఠశాల సమీపంలో 10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ సందర్భంగా ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది .ఈ శిబిరంలో ఆయుర్వేదం యొక్క ప్రాముఖ్యత, అవగాహన, యోగా ప్రదర్శన, జీవనశైలి సంబంధిత రుగ్మతల గురించి వివరించారు. చర్మరోగాలు, వాతారోగాలు, స్త్రీ సంబంధిత రోగాలు, శ్వాస, కాస అర్శరోగాలకు సంబందుంచి మొత్తం 320 మంది రోగులను పరిక్షించి, ఆయుర్వేద్ద మందులు ఇవ్వటం జరిగినిది తధానత్రం ఆయుష్ యోగా ఇంస్ట్రుక్టర్స్ ధ్వారా కొన్ని ఆసనాలు చూపిస్తూ వాటి యొక్క ప్రాముఖ్యత తెలియచేయడం జరిగింది, ఈ క్యాంపు పూర్తియినా తదినంత్రం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల చుంచుపల్లి యోగ ఇన్స్టక్టర్ కమలా రాణి కొచ్చెర్ల టైటీసీసీ ఉమ్మడి జిల్లా వైస్ ప్రెసిడెంట్,ఆయుర్వేద డాక్టర్స్ మరియు సిబ్బంది అందరికీ సాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది నైనిక రిజ్వానా ప్రకృతి హరిత దీక్షరాలు డాక్టర్స్ అందరికి మొక్కలను బహుమతిగా ఇచ్చి ప్రకృతి పై తనకున్న ప్రేమను చాటుకుంది.. ఈ కార్యక్రమంలోజిల్లా ఇంచార్జ్ డా. వెంకేశ్వర్ రావు,డీపీఎం డా. మహేష్ గౌడ్, శిబిరం ఇంచార్జ్ డా. ఎం. లావణ్య,మాజీ మున్సిపల్ కౌన్సిలర్బలిశెట్టి సత్యభామ.హాజరైన వైద్యులు: డా. జి. అరుణ,డా. ఉషా రాణి,డా. సుందర్,డా. జయ,డా. విజయశ్రీ,డా. శ్రీదేవి,డా. పవని,డా. గీతా మాధురి,ఫార్మసిస్టులు:వీరయ్య,రామకృష్ణ,సంతోష్,రేణుక,సాంబశివరావు, ఎస్.ఎన్.ఓ రవీ యోగా ఇన్స్ట్రక్టర్లు మరియు ఆశాలు పాల్గొన్నారు.

## రామవరం యు పి హెచ్ సి హాస్పిటల్‌లో పేషెంట్లకు వివిధ రకాల రక్త పరీక్షలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింహం

కొత్తగూడెం : స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్(ఎస్ఎన్ఎస్పిఏ) కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోని యూపి హెచ్సి హాస్పిటల్ నందు డాక్టర్ రాము ఆధ్వర్యంలో జిల్లాలోని మాత శిశు ఆసుపత్రి కి చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్లు పూజిత మరియు మనిషా పేషెంట్లకు వివిధ రకాల టెస్టులలో స్పెషలిస్ట్ సర్వీసెస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పేషెంట్లకు బ్లడ్ టెస్ట్ డిపి షుగర్ టెస్ట్ లతోపాటు ఎన్సీడీ స్క్రీనింగ్ సికిల్ డిసీస్ స్క్రీనింగ్ టిబి స్క్రీనింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సీ హాస్పిటల్ అధికారి డాక్టర్ రాము సూపర్వైజర్ శ్రీనివాస్ స్టాఫ్ నర్సులు శంకరమ్మ, రాజేశ్వరి, ఏఎన్ఎంలు పద్మ ,రాజేశ్వరి ,ఆశ వర్కర్లు తార, కవిత ,భవాని, రాజమణి, స్పందన, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంఘం

కొత్తగూడెం. మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై చర్చ జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో వైద్యాధికారుల సహకారంతో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని, డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు.అటవీశాఖ అధికారులు, వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి, గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు.అటవీశాఖ అధికారులు, వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి, గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే, ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సూచనలు జారీ చేయడం జరిగింది.

ఇంటర్ కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగ వల్ల కలిగే నష్టాలపై ఈ వారం లో ప్రణాళికలు రూపొందించాలని, యువత, విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అని అన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటదశలోనే కట్టడి చేయాలని, కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లు, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.అదనంగా, యువతలో రక్తదానం అవగాహన కల్పించి రక్తదాన శిబిరాలు, అనిమీయ పరీక్షలు నిర్వహించమని, నర్సింగ్, ఎన్సిసి శిక్షణ ద్వారా యువతకు మార్గనిర్దేశం చేయాలని,



మాదకద్రవ్య నియంత్రణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, యంత్ర పరికరాలు సమకూర్చేందుకు అవసరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, ఎక్సైజ్ సూపర్డెంట్ జానయ్య, ఇంటర్మీడియట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి బంగ్లోస్ వద్ద ప్రైవేట్ డ్రైవర్స్ కు కనీస సౌకర్యాలు కల్పించాలి

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సివిల్ అధికారులకు వినతి పత్రం సమర్పించిన నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో ఇల్లందు బంగ్లోస్ వద్ద ఇటీవల కొత్తగా నిర్మించిన ఎంఏ క్వార్టర్స్ లలో ఉంటున్న జనరల్ మేనేజర్స్ యొక్క ప్రైవేటు కన్వేయన్స్ డ్రైవర్లకు షెల్టర్ నిమిత్తం రెస్ట్ రూములు, డైనింగ్ హాలు, బాత్రూములు తదితర కనీస సౌకర్యాలను కల్పించాలని సింగరేణి ప్రైవేట్ కాన్వేయన్స్ డ్రైవర్స్ యూనియన్-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్పోరేట్ సివిల్ అధికారులకు వినతిపత్రం నాయకులు సమర్పించారు. మంగళవారం నాడు కార్పొరేట్ సివిల్ ఎస్ఈ పి రాజేంద్రప్రసాద్ కి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టాఫర్ లు మాట్లాడుతూ సింగరేణి అధికారులు విధి నిర్వహణలో ఉన్న ప్రైవేటు డ్రైవర్స్ కు ఎండకు,వానకు ఇబ్బందులకు గురికాకుండా, అలాగే రెస్ట్ సమయంలో రెస్ట్ తీసు వడానికి సెల్టర్స్ ను ఏర్పాటు



చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జె మధు కుమార్, కార్యదర్శి ఈ ప్రవీణ్ కుమార్ నాయకులు ఎ లక్ష్మీనారాయణ, మధు కుమార్, ప్రవీణ్ కుమార్, లక్ష్మీనారాయణ, లోకేష్, తాజుద్దీన్, ఖాన్, సతీష్ ,ప్రభాకర్, సూర్య,రవి,జయరాజ్,కే శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరి నియోజకవర్గం తొండవాడలో

## కొత్త రాజకీయ ఆరంభం

చంద్రగిరి, సెప్టెంబర్ 23(ఎల్లో సింగం)

రాజకీయాలు వంశపారంపర్యంగా మారుతున్న ఈ రోజుల్లో, ప్రజాసేవ ధ్యేయంగా కొత్త ఆలోచనలతో ముందుకు వస్తున్నాడు గ్రామస్థుడు నందకుమార్. ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న ఆయనకు బ్రతకడానికి రాజకీయాలు అవసరం లేదని, తన గ్రామ ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం మాత్రమే రాజకీయాల్లోకి అడుగుపెడతానని ప్రకటించారు.“నా చుట్టూ జరుగుతున్న పరిస్థితులు మారాలని అనిపించింది. ఓటు హక్కు వచ్చి 17 సంవత్సరాలు అయినా మార్పు కనిపించలేదు. అందుకే ఒక అడుగు ముందుకు వేసి రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నా,అని నందకుమార్ అన్నారు. గ్రామంలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం పలు వాగ్దానాలను ఆయన ప్రజలతో పంచుకున్నారు. వాటిలో ముఖ్యంగా:మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించడం విద్యార్థులకు ఉచిత ట్యూషన్, టాప్ 3 ర్యాంకర్లకు ఇంటర్ ఉచిత చదువు సౌకర్యంక్రీడా మైదానం, ఉచిత క్రీడా శిక్షణ నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ, సాఫ్టువేర్ కోర్సులు మహిళలకు ఇంటి వద్దనే ఆదాయం సంపాదించే అవకాశాలు, బ్యాంకింగ్ సౌకర్యాలు గ్రామానికి ఉచిత మినరల్ వాటర్ సరఫరా, పార్కులు, లైబ్రరీ అభివృద్ధి ఎస్సీ, ఎస్టీలకు ఉపసర్పంచ్ పదవిలో భాగస్వామ్యంవృద్ధులు





యువత మధ్య యంగిస్తాన్ కార్యక్రమం విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థల ఫీలో రాయితీలు, ఉచిత జిమ్‌మసీదు, వాల్మీకి ఆలయానికి స్థలాలు, అర్హులైన వారికి గృహస్థలాలు ప్రజల సలహాలు, సూచనలు తీసుకొని మన గ్రామాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించడానికి కృషి చేస్తా నేను రాజకీయాల్లోకి రావచ్చో రాకూడదో నిర్ణయం మీ చేతిలో ఉంది. ఏ నిర్ణయం వచ్చినా స్వీకరిస్తాను అని ఆయన స్పష్టం చేశారు. తొండవాడ ప్రజల ఆశీస్సులతో త్వరలోనే నందకుమార్ రాజకీయ రంగప్రవేశం చేయబోతున్నారు.

## కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు స్వస్తి నారి స్వశక్తి పరివార్ కార్యక్రమం - డాక్టర్ సుభాష్ రాజా








కుప్పం సెప్టెంబర్ 23/(ఎల్లో సింగం )

అభియాన్ కార్యక్రమాన్ని డాక్టర్ సుభాష్ రాజా, డాక్టర్ సుధారాణి, సర్పంచ్ కె రాజశేఖర్, ఎంపీటీసీ రామచంద్రప్ప మరియు టీడీపీ ప్రజా ప్రతినిధి లు గారి చేతుల మీదగా ప్రారంభించబడింది ఈ కార్యక్రమంలో ఎన్. కొత్తపల్లి చుట్టుపక్కల గ్రామాల నుంచి గర్భవతులు బాలింత తల్లులు వృద్ధులు మరియు మిగతా వారు కూడా వచ్చి ఆసుపత్రిలో లభించే వైద్య పరీక్షలను, స్త్రీ ల కి కాన్సర్ పరీక్షలు, మరియు గర్భవతు ల కు, రక్త పరీక్షలు, గర్భ పరీక్షలు చేయంచుకున్నారు ఈ ప్రత్యేక కార్యక్రమని కి గాను ఏరియా హాస్పిటల్ కుప్పం చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బాలాజీ, పి ఈ ఎస్ మెడికల్ కాలేజ్ నుండి స్పెషలిస్ట్ డాక్టర్లు డాక్టర్ కృషిత గైనకాలజిస్ట్, డాక్టర్ ఉదయలక్ష్మి ఈ ఎన్ టి డాక్టర్ సుప్రీత్ జనరల్ మెడిసిన్, చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ జ్యోషిత, ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి కాను విచ్చేసి ప్రజలను పరీక్షించి అవసరమైనటువంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనటువంటి మందులును అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సుభాష్ రాజా గర్భవతుల గురించి మాట్లాడుతూ గర్భం ధరించినప్పటి నుంచి డెలివరీ పోస్ట్ డెలివరీ సందర్భాలలో సమతుల్య ఆహారం మరియు ఐరన్ కలిగిన ఆహారాన్ని తప్పకుండా తినాలని ఆరోగ్యవంతమైన తల్లులు ఆరోగ్యవంతమైన పిల్లలను ఈ సమాజానికి అందించాలని గర్భం ధరించినప్పటి నుంచి డెలివరీ వరకు ప్రభుత్వం వారు అందించే పలు సేవలను పీఎంఎంవివై జె ఎస్ వై వంటి ప్రభుత్వ పథకాలను గూర్చి ప్రతి గర్భవతికి వివరించారు వైద్య సిబ్బంది ఉన్నది ప్రజలకు ఆరోగ్యాన్ని అందించడం కోసమే కావున వారి సర్వీసెస్ ని తగిన విధంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు( స్వస్తి నారి -స్వశక్తి పరివార్ అభియాన్) కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా ఉండాలని దానికి అవసరమైన చర్యలకు ప్రభుత్వం వారు అందించే ప్రతి సర్వీసును వినియోగించుకోవాలని ప్రతి గృహిణి ఆరోగ్యంగా ఉంటే ఆ ఇల్లు ఆరోగ్యంగా ఉంటుందని ఆ గృహిణి ఆరోగ్యంగా చూసుకుంటుందని వివరించారు

ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశాలు,ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు

# సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం

## సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్ లో యూనియన్ కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. వీరస్వామి అధ్యక్షతన జరిగిన యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈ నెల 20 వ తారీఖున సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అధ్యక్షులు వి. సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి మరియు కె. రాజ్ కుమార్ తదితరులు రాష్ట్ర ముఖ్య మంత్రి ఇ. రేవంత్ రెడ్డి ని కలసి సింగరేణి కార్మికులకు లాభాల వాటా మరియు తదితర డిమాండ్ల పరిష్కారం కొరకు మాట్లాడగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ మరియు సింగరేణి యాజమాన్యం తో కలిసి లాభాల వాటా గురించి మాట్లాడుకోమన్నారని, కానీ గుర్తింపు సంఘాన్ని పిలవకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని సింగరేణి కార్మికుల మనోభావాలను దెబ్బతీశారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఒక ప్రకటనలో ఆరోపించారు. పిఎల్ఆర్ఎస్ నిర్ణయం కొరకు నిన్న జరగాల్సిన స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశం ఐ ఎన్ టియుసి అంతర్గత తగాదాలతో కోర్ట్ కు వెళ్ళి కమిటీ సమావేశం జరగకుండా చేశారని, అలాగే 11వ వేజ్ బోర్డు కాలంలో కూడా కోర్ట్ కు వెళ్ళి జాప్యం చేసి, చివరి రోజున కలవడం జరిగిందని, ఇలా ఐ ఎన్ టి యు సి వారు కార్మికులకు మంచి చేస్తున్నారా లేక చెడు చేస్తున్నారా కార్మికులు ఆలోచించాలని వారు సూచించారు.. ఓన్ యువర్ ఓన్ హౌస్ స్కీమ్ విషయం లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కృషి ఫలితంగా 2009 లో యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసినప్పటికీ నేటి వరకు ఎలాంటి చర్యలు గైకొనకపోవడం ధారుణమన్నారు. పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ను కోల్ ఇండియా లో మాదిరిగా కంపెనీ యే భరించాల్సి ఉండగా, 91 కోట్లు ఖర్చు అవుతుందని చెబుతూ నేటి వరకు యాజమాన్యం స్పందించడం లేదని, కనీసం ప్రస్తుతం కంపెనీ ఆర్జించిన లాభాల నుండి అట్టి టాక్స్ ను కార్మికులకు చెల్లించకుండా రూ. 4035 కోట్లను ప్రక్కన పెట్టిందని వారు ఆరోపించారు. మెడికల్ ఆన్ ఫిట్ అయిన/చని పోయిన కార్మికుల పిల్లలకు డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్ ఇవ్వకుండా 240 మందిని మెడికల్ ఫిట్ అయినప్పటికి విటిసి కి పంపకుండా ఆపడం సహించరాని విషయం అన్నారు. యాజమాన్యం కార్పోరేట్ మెడికల్ బోర్డు నిర్వహించకుండా సింగరేణి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని ఇది యాజమాన్యం కార్పోరేట్ మెడికల్ బోర్డు నిర్వహించకుండా సింగరేణి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని ఇది సహించరాని విషయమని కావున కార్పోరేట్ మెడికల్ బోర్డు ను యదావిడిగా నిర్వహించి కార్మికులకు న్యాయం చేయాలని వారు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గత ఏడాది సంస్థ అభివృద్ధి కోసం లాభాల నుండి తీసి పక్కకు పెట్టిన రూ. 2289 కోట్లను దేని కోసం ఖర్చు చేశారో నేటివరకు తెలుపలేదని తిరిగి ఈ సంవత్సరం 34 శాతం లాభాల్లో వాటా ప్రకటన కు ముందు పక్కకు పెట్టిన రూ. 4034 కోట్లను దేని కోసం ఖర్చుపెడతారో వివరాలను తెలుపకుండా కనీసం గుర్తింపు సంఘంతో చర్చించకుండా లాభాల్లో వాటా ప్రకటన చేయించడం సరైన విధానం కాదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నిరసన వ్యక్తం చేస్తుందని, అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5500 మాత్రమే చెల్లించడం ధారుణమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్, కొత్తగూడెం కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి, ఎస్.వి.రమణమూర్తి, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున రావు, నాయకులు కె. రాములు, ఎస్.నాగేశ్వర్ రావు, ఎస్.రాము, ఎస్. శ్రీనివాస్, హుమాయూన్, గోపికృష్ణ, బండారు మల్లయ్య, మాచర్ల శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా మూడో రోజు బతుకమ్మ వేడుకలు

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మరియు శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ-సింగం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : దసరా సంబరాల్లో భాగంగా మూడవ రోజు జరుపుకునే ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ , శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ హాజరై, మహిళా ఉద్యోగులతో కలిసి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పూజలో పాల్గొని ఆడి, పాడారు. సంప్రదాయం ప్రకారం చామంతి, మందార, సీతమ్మజడ, రామబాణం వంటి పూలతో మూడంతరాలలో బతుకమ్మను నిర్మించి, తామర పాత్రల్లో కళాత్మకంగా అలంకరించడం జరిగింది. మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పూలతో బతుకమ్మను అందంగా అలంకరించడమే కాకుండా భక్తి భావంతో నృత్యాలు, ఆడిపాడుతూ సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేశారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా జానపద గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో కార్యక్రమం మరింత రసవత్తరంగా సాగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వల్ల సాంఘిక ఐక్యత బలపడుతుందని పేర్కొన్నారు. అలాగే ముద్దపప్పు బతుకమ్మ సమర్పణ ఆరోగ్యం, ఐశ్వర్యం, కుటుంబ శ్రేయస్సుకు దోహదం చేస్తుందనే విశ్వాసాన్ని అన్నారు. శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ ఇటువంటి పండుగలు ఉద్యోగుల మధ్య సఖ్యత, సామరస్య వాతావరణాన్ని పెంచుతాయని, కార్యాలయ వాతావరణంలో ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనీనా, వైద్య శాఖ సిబ్బంది, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కిడారి సర్వేశ్వరరావు కు ఘన నివాళి

### రక్తదాన శిబిరం ఏర్పాటు కిడారి ఆశయసాధనకు కృషి చేస్తాం: రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్





రంపచోడవరం సెప్టెంబర్ 23 (ఎల్లో సింగం ప్రతినిధి):

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కిడారి ఘట్ వద్ద రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 7వ వర్ధంతి జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఘన నివాళి అర్పించిన అనంతరం ఉచిత రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు నివాళి అర్పించిన అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడ్లడుతూ గిరిజన ప్రాంతంలో ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకుడని అరకు నియోజకవర్గం పరిధిలో ఆయన చేసిన అభివృద్ధి మరువలేనిదని మారుమూల గ్రామంలో రోడ్డు, డ్రైనేజీ సీసీ రోడ్డు మంచినీటి సదుపాయాలు కల్పించిన ఘనత కిడారి సర్వేశ్వర్రావుదని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎనలేని కృషి చేసిన గొప్ప నాయకుడని కిడారి సర్వేశ్వర్రావు ఆశయాలను అమలు పరచడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,బీజేపీ సీనియర్ నాయకుడు పాంగి రాజారావు,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,మండల అధ్యక్షులు కిల్లో ఆనంద్, శతక బొంజుబాబు, సర్పంచులు పాంగి పాండురంగ స్వామి,పేటెలి దాసుబాబు,తామర్ల సత్యనారాయణ, వనుము లక్ష్మణ్, శివశంకర్, బొంజన్న దొర, కృష్ణారావు,లకే పార్వతమ్మ, ఉషారాణి,అంబిడి జ్ఞాన ప్రకాష్,ఎంపీటీసీ కొమ్మ రమ,మాజీ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు,శెట్టి బాబురావు, అంటిపర్తి బుజ్జిబాబు, కిల్లో బలరాం,టీడీపీ సీనియర్ నాయకుడు గడ్డంగి రాంమూర్తి, మండల ప్రధాన కార్యదర్శిలు సిర్గం సూర్యకాంతం, తేడాబారికి ఆనంద్,కొంతేరి జగన్రాయ్,బొడ్డ శ్యామ్,మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణీ,పి ఎ సి ఎస్ చైర్మన్లు నరంజి ప్రసాద్, సామల బాబూజీ, పాంగి సుబ్బారావు మాజీ ఎంపీటీసీ అంబిడి రాంబాబు టీడీపీ నాయకులు మండ్యాగురు స్వామి, పెల్లమల రామలింగం త్రినాధ్,మజ్జి చిన్ని, రామారావు, రవి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన

### హాస్పిటల్ - చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు





నందిగామ పట్టణం : ఎల్లో సింగం

ప్రభుత్వ విప్ , స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్ శాఖ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సౌజన్యంతో నందిగామ దేవినేని వెంకటరమణ ఏరియా హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన పదవ జాతీయ ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు గారు కొప్పుల కృష్ణ మోహన్ ఈ కార్యక్రమంలో ఏ సి పి ఏ బి జి తిలక్ గారు మున్సిపల్ కమిషనర్ జి లోవరాజు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి . అనంతరం పలువురు మాట్లాడుతూ భారతదేశంలో పురాతన కాలం నుంచే ఆయుర్వేదం ఆచరణలో ఉంది. ప్రస్తుతం జీవనశైలి కారణంగా అనేక వ్యాధులు ప్రబలుతున్నాయి ఈ తరుణంలో తక్కువ వ్యయంతో సమర్థవంతమైన వ్యాధులను నయం చేసే ఆయుర్వేదం వైపు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , ప్రముఖ హెూమియోపతి డాక్టర్ భాను ప్రసాద్ , లైన్స్ క్లబ్ మెంబర్ గాంధీ , మారం అమరయ్య , హాస్పిటల్ సూపరిండెంట్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్

విజయవాడ ఎల్లో సింగం

పున్నమి ఘాట్‌లో శోభాయమానంగా విజయవాడ ఉత్సవాలు విజయవాడ పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్ ఘనంగా ప్రారంభమైంది. రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు విస్తృతంగా హాజరై ఈ వేడుకలను విశేషంగా ఆస్వాదించారు.

ఉత్సవ్ ప్రారంభం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కలిసి విజయవాడ ఉత్సవ్‌ను ప్రారంభించారు. గవర్నర్ హాజరు

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉత్సవ్ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉత్సవ్ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై





ఘనత చేకూర్చారు. డ్రోన్ షో.. సాంస్కృతిక ప్రదర్శనలుపున్నమి ఘాట్‌లో డ్రోన్ షో, సాంస్కృతిక ఉత్సవాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రకాశం బ్యారేజీపై బాణాసంచాప్రకాశం బ్యారేజీపై వెలిగిన బాణాసంచా వెలుగులు నగరానికి నూతన కాంతి చేకూర్చాయి.క్రాకర్స్ షోను తిలకించిన ప్రముఖులు వెంకయ్యనాయుడు, నారా లోకేష్‌తో పాటు కొల్లు రవీంద్ర, దుర్గేష్, కేశినేని చిన్ని, విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కూటమి ఎమ్మెల్యేలు క్రాకర్స్ షోను వీక్షించారు. ఉత్సవాల్లో ప్రజల రద్దీ విజయవాడ వాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి పున్నమి ఘాట్‌లో జరిగిన ఉత్సవాలను ఆస్వాదించారు.

---

# నల్ల బ్యాడ్జీలతో నిరసన

## కాపు కృష్ణ ప్రధాన తెలంగాణ బొగ్గు గని కార్యదర్శి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య న న్యాయమైన నికర లాభం నుండి 34% ఇవ్వాలని వి కే సి ఎం పివికె 5 షాఫ్ట్, ఎస్ ఎన్ పి సి, ఆర్ సి హెచ్ పి, కిష్టారం ఓసి జేవిఆర్ఓసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం.కార్మికులకు ఇచ్చే లాభాల్లో 75% పైగా కోత విధించారని ఆగ్రహం కాపు కృష్ణ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం లిమొత్తం రూ. 6394 కోట్ల లాభాలు గడిస్తే, కేవలం 2360 కోట్లలో 34% ఇవ్వడం ఏమిటని సమైక్య రాష్ట్రంలో అయినా, ఇప్పుడైనా సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ద్రోహమే చేసింది.నమ్మి ఓటేసినందుకు సింగరేణి కార్మికులను నయ వంచన చేసిందని మండిపాటు లిబిఆర్ఎస్ పాలనలో సింగరేణి కార్మికుల సంక్షేమం.. కాంగ్రెస్ పాలనలో ఘోరమైన సంక్షోభం అంటూ ఫైర్నికర లాభాల్లో కోట్లలో 34% ను కార్మికులకు బోనస్ గా ప్రకటించాలని తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం పక్షాన కాపుకృష్ణ డిమాండ్ చేశారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవనే విషయం సింగరేణి కార్మికుల విషయంలో మరోసారి రుజువైంది.దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తీపి కబురు బదులు చేదు కబురు చెప్పి కార్మికుల కడుపు మీద కొట్టి తీవ్ర నిరాశకు నెట్టారు. మొత్తం లాభం 6394 కోట్ల నుండి కాకుండా, 2360 కోట్ల నుండి బోనస్ చెల్లించడం దారుణం.

పంచాల్సిన వాటాను తగ్గించి, శాతాలు పెంచి సింగరేణి కార్మికులను దారుణంగా మోసము చేశారు. మోసం చేసి, మొత్తంగా సంస్థ గడించిన లాభాల ఆధారంగా ప్రతి ఏడాది కార్మికులకు ఇచ్చే బోనస్ ను కూడా బోగస్ చేసారు.లాభాల వాటలో నికర లాభం నుండి సుమారు 75% కోత విధిస్తూ కార్మికులకు చేసిన అన్యాయాన్ని తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాం.ఎంతో శ్రమించి సంస్థకు మంచి ప్రాఫిట్ చూపించినందుకు డబుల్ వాటా సుమారు 5 లక్షలు వస్తుందన్న కార్మికుల ఆశలను అడియాశలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.

గతంలో కేసీఆర్ సర్కారు ఎప్పుడైనా నికర లాభంలో కార్మికులకు వాటా ఇచ్చారు.

కాంగ్రెస్ మాత్రం వచ్చిన లాభాన్ని మూడో వంతు పక్కన పెట్టి మిగిలిన ఒక వంతులో వాటా ఇవ్వడం దుర్మార్గం.గతేడాది సింగరేణి భవిష్యత్ ప్రణాళిక కోసమని కాంగ్రెస్ మాత్రం వచ్చిన లాభాన్ని మూడో వంతు పక్కన పెట్టి మిగిలిన ఒక వంతులో వాటా ఇవ్వడం దుర్మార్గం.గతేడాది సింగరేణి భవిష్యత్ ప్రణాళిక కోసమని పక్కన రూ.2,289 కోట్లు ఏమయ్యాయో తెలియని పరిస్థితి. ఇప్పుడు 4034 కోట్ల సింగరేణి సొమ్ముకు ఎసరు పెట్టారు! గత సంవత్సరం 33% ఇవ్వగా మిగిలిన 67% ఈ సంవత్సరం ఇస్తానన్న 34 శాతం మిగిలిన 66% తో ఏ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చినంక ఒకే సంవత్సరంలో సింగరేణి సంస్థ అభివృద్ధికి అని రెండుసార్లు అమౌంట్ ని ఉంచుతున్నారు.కార్మికులకు హక్కుగా రావాల్సిన వాటా ఎవరి జేబులకు మళ్లిస్తున్నట్లు?కార్మికులు చేసిన కష్టానికి, ఫలితం ఇవ్వకపోవడం దారుణం.కెసిఆర్ మార్గనిర్దేశనంలో తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకు పోయింది.కార్మికుల కష్టానికి గుర్తింపుగా ఆర్జించిన నికర లాభాల నుంచి కార్మికులకు ప్రతి ఏడాది వాటాను పెంచుతూ వచ్చారు.సమైక్య రాష్ట్రంలో 1998-99 నుంచి 2010-11 వరకు సింగరేణి లాభాల్లో కార్మికులకు ఇచ్చిన వాటా కేవలం 11నుండి 16 శాతమే. అప్పుడున్న ప్రభుత్వాలు యూనియన్లు 12 సంవత్సరాల లో 6% మాత్రమే పెంచడం జరిగింది. కానీ టీబీజీకేఎస్ వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు 16% నుండి 32 శాతం వరకు పెంచడం జరిగింది 10 సంవత్సరాలలో 16% పెంచడం జరిగింది. కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నికర లాభం నుండి సింగరేణి సంస్థ అభివృద్ధి గాని దాదాపు నాలుగు వేల కోట్లు పక్కన పెట్టడం జరిగింది మరి కార్మికులకు ఇస్తున్న 34% ఇవ్వగా మిగిలిన 66% సింగరేణి సంస్థ అభివృద్ధికే కదా స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమం వెంట నడిచిన సింగరేణి కార్మికుల



కష్టాలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చారని.

2022-23లో కార్మికులకు సంస్థ లాభాల్లో ఏకంగా 32 శాతం వాటాను ప్రకటించి కార్మికుల కష్టానికి గుర్తింపు, గౌరవం ఇచ్చారు.లాభాల వాటాను 16 శాతం ఉన్నదానిని 32 శాతం వరకు పెంచిన ఘనత తెలంగాణ కేసీఆర్ కే దక్కుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అందరికీ వెలుగు అందించే సింగరేణి కార్మికుల జీవితాల్లో చీకటి తొలగించాల్సిన ప్రభుత్వం చీకటి నింపే ప్రయత్నం చేస్తుంది.సమైక్య రాష్ట్రంలో కార్మికులకు జరిగిన అన్యాయం కంటే తీవ్ర అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని

బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా కార్మికులకు చెల్లించినట్లుగానే లాభాల్లో వాటా చెల్లించాలని, నికర లాభం లో 34% బోనస్ గా ప్రకటించాలని వచ్చిన నికర లాభం నుండి 34% ఇస్తే సుమారుగా ప్రతి ఒక్క కార్మికునికి ఐదు లక్షల వరకు వస్తాయి. టీబీజీకేఎస్ పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ

కార్మికుల పక్షాన పోరాటం చేస్తుంది. దీనిలో భాగంగా అన్ని మైన్స్ ల మీద అన్ని డిపార్ట్మెంటులలో అన్ని ఆఫీసులలో నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలియజేయాటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాపుకృష్ణ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి టీబీజీకేఎస్. గడప రాజయ్య కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్. సెంట్రల్ కమిటీ మెంబర్ కాగితం విజయకుమార్, ఫిట్ సెక్రటరీ కుమార్ రాజ్ కుమార్ అశోక్ వెంకటేశ్వర్లు శ్రీకాంత్ విద్యాసాగర్ రాజేష్ అనుదీప్ రాజేశ్వరరావు తిరుపతయ్య పిచ్చయ్య తదితర కార్మిక నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

---

# ఆయుర్వేదంతో ఆరోగ్యం మెరుగు...

## ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ హేమాక్షి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ఆరోగ్యానికి ఆయుర్వేదం ఆవశ్యకతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి తెలిపారు. 10 వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని బూర్జ,ఆయుర్వేద వైద్యశాలలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయుర్వేద ఆవశ్యకత మరియు అందుబాటులో ఉన్న ఉచిత ఆయుర్వేద వైద్య సేవలపై డాక్టర్ హేమాక్షి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ధన్వంతరి జయంతి సందర్భంగా ప్రతీ ఏటా సెప్టెంబర్ 23న జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని,ఆయుర్వేద ఫర్ పీపుల్ అండ్ ప్లానెట్ సారాంశం అని అన్నారు.మన దేశ ఆయుర్వేద వైద్యానికి ప్రాచీన కాలంఅందుబాటులో ఉన్న ఉచిత ఆయుర్వేద వైద్య సేవలపై డాక్టర్ హేమాక్షి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ధన్వంతరి జయంతి సందర్భంగా ప్రతీ ఏటా సెప్టెంబర్ 23న జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని,ఆయుర్వేద ఫర్ పీపుల్ అండ్ ప్లానెట్ సారాంశం అని అన్నారు.మన దేశ ఆయుర్వేద వైద్యానికి ప్రాచీన కాలం నుండి ఎంతో ప్రాముఖ్యత ఉందనీ, దీర్ఘకాలికంగా వేధిస్తున్న అనేక రుగ్మతలకు ఆయుర్వేద వైద్యం ద్వారా మంచి ఫలితాలు ఉంటున్నాయని తెలియజేశారు. కాలానుగుణంగా ప్రబలే కొన్ని అనారోగ్య సమస్యలకు ఆయుర్వేదం చక్కని పరిష్కారం అనీ,ఇప్పటికే పలు గ్రామాల్లో ఉచిత ఆయుర్వేద శిబిరాలు నిర్వహిస్తూ అనేక రుగ్మతలకు వైద్యం అందజేస్తూ,ప్రజల్లో ఆయుర్వేద ఆవశ్యకతపై అవగాహన పెంపొందిస్తున్నామని తెలిపారు.ఆయుష్ శాఖ ద్వారా ఆశా కార్యకర్తలకు కూడా శిక్షణ ఇచ్చి,ప్రజలకు ఆయుర్వేదంపై అవగాహన కల్పించే విధంగా పుస్తక మెటీరియల్ ను అందజేయడం జరిగిందన్నారు.అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఔషద మొక్కలపై డాక్టర్ హేమాక్షి అక్కడ వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది శ్రీనివాసరావు, పద్మ,విజయ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఆర్డీటీ సంస్థను నిలబెట్టడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

- ఆర్డీటీ రెన్యూవల్ విషయం త్వరలోనే ప్రధాని దృష్టికి
- మంత్రి నారా లోకేష్ గారి చొరవతో ఆర్డీటీ రెన్యూవల్ సాధిస్తాం
- ఎం.ఎస్.రాజు, మడకశిర ఎమ్మెల్యే



ఏపీ సచివాలయం/వెలగపూడి:ఎల్లో సింగం
రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్(ఆర్డీటీ) సంస్థకు అన్ని విధాలా అండగా నిలబడి, ఆ సంస్థను నిలబెట్టడం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా పాయింట్ వద్ద ఉమ్మడి అనంతపురంజిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురంజిల్లాకు ఒక వరం. దాదాపు 4వేల గ్రామాల్లో సేవలు అందిస్తోంది. 70వేల ఇళ్లు పేదలకు నిర్మించి ఇచ్చింది. అనంతపురంజిల్లాను హార్టీకల్చర్ హబ్ గా మార్చిన ఘనత ఆర్డీటీ సంస్థది. పేదవారి పిల్లలను దేశవిదేశాలు, ఇతర రాష్ట్రాల్లో చదివిస్తోంది. 600పడకల ఆసుపత్రిని పెట్టి బత్తలపల్లి, కనేకల్లు, కళ్యాణదుర్గం, అనంతపురం, రాయలసీమలోని ఇతర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలను ఉచితంగా అందిస్తోంది. ఎఫ్.సీ.ఆర్.ఐ రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకుంటే గత ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లకుండా నిర్లక్ష్యం చేసింది. నేడు ఆ నెపాన్ని కూటమి ప్రభుత్వంపై నెట్టేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. ఆర్డీటీకి ఎఫ్.సీ.ఆర్.ఐ రెన్యూవల్ సాధించి ఆ సంస్థను నిలబెట్టేవరకు మేం ప్రభుత్వం నుండి కృషి చేస్తాం. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆర్డీటీకి ఎఫ్.సీ.ఆర్.ఐ రెన్యూవల్ చేపిస్తాం. ఈ విషయాన్ని మంత్రి లోకేష్ గారు ప్రధాని దృష్టికి కూడా తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం. రెన్యూవల్ వచ్చే వరకు మేం ఆర్డీటీకీ అండగా నిలుస్తాం. అనంతపురంజిల్లా ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు...మేం ఆర్డీటీ సంస్థను నిలబెట్టడం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నాం. ఆర్డీటీని నిలబెట్టడం కూటమి ప్రభుత్వం బాధ్యత అని మంత్రి నారా లోకేష్ జిల్లా ప్రజలకు చెప్పాలని చెప్పారు. ఖచ్చితంగా ఆర్డీటీ సంస్థను కాపాడుకుంటాం.

# మారుతున్న నేరాలకు అనుగుణంగా పోలీసింగు చేయాలి

## విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్





విజయనగరం,ఎల్లో సింగం
విజయనగరం జిల్లాలో వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో సెప్టెంబరు 23న జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ నిర్వహించి, దర్యాప్తులో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్.డి.పి.ఎస్., పోక్సో, అట్రాసిటీ, మిస్సింగు, రోడ్డు ప్రమాద కేసులను, లాంగ్ పెండింగు కేసులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ సమాజంలో మారుతున్న నేరాలకు అనుగుణంగా పోలీసుల పని తీరు మార్చుకోవాల్సి ఉంటుందని, అందుబాటులో ఉన్న టెక్నాలజీ మరియు ఇతర సాంకేతిక విధానాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, పోలీసు స్టేషనుకు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదతో వ్యవహరించాలని, పోలీసు స్టేషనుకు వచ్చిన కారణాలను తెలుసుకొని, వారికి సహాయపడాలన్నారు. పోలీసు అన్నది ఒక వ్యవస్థని, ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో పని చేసి, ప్రజల అంచనాలనుఅందుకోవాలన్నారు. పోలీసు స్టేషను పరిశుభ్రంగాను, స్టేషను ప్రాంగణంను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలన్నారు. గతంలోని పోలీసింగుకు ప్రస్తుత పోలీసింగులో ఎన్నో మార్పులు వచ్చాయని, కొత్త తరహా నేరాలు సైబరు క్రైం, వైట్ కాలర్ నేరాలు, గంజాయి, మాదక ద్రవ్యాలు, పోక్సో కేసులు వంటి పెరుగుతున్నా యన్నారు. నమోదవుతున్న కేసులకు అనుగుణంగా పోలీసుల పని తీరును మెరుగు పర్చుకోవాలన్నారు. పోలీసు స్టేషను పరిధిలో నివసించే చెడు నడత కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టాలని, వారి ప్రవర్తన, నడవడికకు అనుగుణంగా వారిపై కఠిన చర్యలు చేపట్టాలన్నారు. క్రింది స్థాయి సిబ్బంది క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేసే విధంగా చూడాలన్నారు. సైబరు నేరాలు, మాదక ద్రవ్యాలు, మహిళల భద్రత, గంజాయి, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాలు పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని, ఇందుకుమహిళ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళల సమస్యల పట్ల అధికారులను ఆదేశించారు. మహిళల సమస్యల పట్ల ఫిర్యాదు చేసేందుకు పోలీసు స్టేషనుకు వచ్చే వారితో సానుకూలంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ప్రజలతో మాట్లాడే సమయంలో సంయమనం పాటించాలని, నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.బెట్టింగులు, ఆర్గనైజ్డ్ జూదాలు, కోడి పందాలు నిర్వహించకుండా చర్యలు చేపట్టాలని, అటువంటి వ్యక్తులను ముందుగా గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్ర స్థాయిలో గంజాయి సేవించే వ్యక్తులను గుర్తించి, వారికిచిన్న మొత్తాల్లో గంజాయిని సరఫరా చేసే పెడ్లర్స్ ను, వారికి గంజాయిని సరఫరా చేసే వ్యాపారులపై కేసులు నమోదు చేయాలన్నారు. వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన ఎన్.డి.పి.ఎస్. కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను నిబంధనలుప్రకారం డిస్పోజ్ చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు. వివిధ పోలీసు స్టేషన్లులో నమోదై, దర్యాప్తులో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులు, పోక్సో కేసులు, ఎన్డీపిఎస్, మిస్సింగు, 194 బి.ఎన్.ఎస్. కేసులు, మహిళలపై జరుగుతున్న దాడుల కేసులను, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎన్ఫోర్సుమెంటు కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, దర్యాప్తు పెండింగులో ఉండుటకు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొని,దర్యాప్తు పూర్తి చేయుటకు అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు. మిస్సింగు వ్యక్తులను ట్రేస్ చేయుటకు, నాన్ బెయిలబుల్ వారంట్లను ఎగ్జిక్యూట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ ఆదేశించారు.ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిఎస్పీలుఆర్.గోవిందరావు,ఎస్.రాఘవులు , ఎం.వీరకుమార్, పలువురు సిఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గడువులోగా పరిశ్రమల స్థాపనకోసం వచ్చిన దరఖాస్తులకు అనుమతులు ఇవ్వాలి

## జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి




విజయనగరం, ఎల్లో సింగం
మంగళవారం కలెక్టర్ ఆయన ఛాంబర్ లో జిల్లా స్థాయి పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అందిన 893 దరఖాస్తులకు గానూ 67 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటిని గడువు లోగా పరిష్కరించాలని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి వద్ద 30, ఏ.పి.ఐ ఐ సి వద్ద 1, ఫ్యాక్టరీస్ వద్ద 3, లీగల్ మెట్రోలజీ వద్ద 32, గ్రౌండ్ వాటర్ శాఖ వద్ద 1 చొప్పున పెండింగ్ ఉన్నాయని, వీటిని వెంటనే పరిష్కరించాలని అన్నారు. పిఎంఈజిపి క్రింద 151 దరఖాస్తులు గ్రౌండ్ అయ్యాయని, వాటి జాబితాను అందజేయాలని జిల్లా మేనేజర్ కు సూచించారు. ఈ సమావేశంలో పరిశ్రమల జిల్లా మేనేజర్ కరుణాకర్, ఎల్.డి.ఎమ్ మూర్తి, నాబార్డ్ డీడీఎం నాగార్జున, పీసీబీ ఈ ఈ సరిత తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభం




అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్ అసోసియేషన్ నిర్వహించే 2025 సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లు సెప్టెంబర్ 23–25 తేదీలలో గుంటూరు, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ Synthetic Athletic Track వద్ద ప్రారంభమయ్యాయి. దక్షిణ భారతదేశం నుండి యువ అథ్లెట్లు వివిధ ట్రాక్ %డ% ఫీల్డ్ ఈవెంట్స్‌లో పోటీ పడుతూ తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా తదుపరి తరం క్రీడా ప్రతిభలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in